# విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

- పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలి
- వైద్య విద్య ప్రైవేటీకరణను ఆపాలి - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-బెలగాం : ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని, సూపర్ హిట్ సువరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైందే తప్ప ఏఒక్క విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షలాగా ప్రైవేట్‌పరం చేస్తుందని అన్నారు. యువ గళం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77రద్దు చేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్‌లో కంప్లీట్ అయితే సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇస్తే ఏవిద్యార్థి డిగ్రీలో చేరుతారని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారని మండిపడ్డారు. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏజిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు హరికృష్ణ, చరణ్, వికాస్, సుధీర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోండి

విశాలాంధ్ర-కురుపాం : సుమారు రెండు దశాబ్దాలుగా అవుట్ సోర్సింగ్ విదానంలో సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో కలెక్టర్ సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయలు ఉద్యోగ భద్రత కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15-20 సంవత్సరాల నుండి చాలీచాలని జీతంతో గిరిజన విద్యార్థులకు చదువులు చెబుతున్నామని, "మెగా డిఎస్సీ"లో మా పోస్టులు కలిపి మాకు ఉపాధి లేకుండా చేసి మా కుటుంబాలను రోడ్డు మీద పడేయవద్దని విజ్ఞప్తి చేశారు. మమ్మల్ని కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక దివాకర్, ఉమా కుమారి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఫేజ్ అడ్మిషన్లు పూర్తి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఫేజ్‌లో ఇప్పటివరకు అన్ని గ్రూపులు కలిపి 142 అడ్మిషన్స్ అయ్యాయని ప్రిన్సిపాల్ డా.టి.శ్రీవరం తెలిపారు. ఇంకా అడ్మిషన్స్ కోసం అప్లై చేసిన వాళ్ళు 15మంది వరకు ఉన్నారని వారి సీట్ ఆలోట్మెంట్ చిన్న లోపాల కారణంగా ఆగాయని చెప్పారు. మంచి తెలివైన విద్యార్థులు చేరినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసారు. బోధన అనుభవం ప్రతిభ గల అధ్యాపకులు చిత్తశుద్ధితో బోదిస్తున్నారని విశాలమైన తరగతి గదులు మంచి ల్యాబ్ లు కంప్యూటర్లు ఉన్నాయని తెలిపారు. ఇంకా 90 వరకు సీట్లు ఉన్నాయని కళాశాలలో చేరదలిచిన వారు సెకండ్ ఫేజ్ లో అప్లై చేసుకోవాలని కోరారు. కళాశాల ను ఇంకా అభివృద్ధి చేయాలనీ అదనపు తరగతి గదులు మరికొన్ని ప్రయోగశాలలు ఓపెన్ జిమ్ లాంటి సౌకర్యాల కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎంఎం నాయక్‌ని ఈ రోజు విజయవాడ లో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అందుకు శ్రీ నాయక్ అనుకూలముగా స్పందించారని తెలిపారు.

## నేడే మహిళల ప్రత్యేక మెగా వైద్య శిబిరం

సూపరింటెండెంట్ డా.మీనాక్షి

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు ఏరియా ఆసుపత్రి లో నేడు మహిళలకు ప్రత్యేక మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో సెప్టెంబరు 17 వ తేదీనుండి స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.అందులో భాగంగా శనివారం సాలూరు ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా మహిళలకు ఎన్‌సీడీ స్క్రీనింగ్, కేన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ సంరక్షణ మరియు మాతా శిశు రక్షణ కార్డులు, టీకాలు,రక్తహీనత స్క్రీనింగ్ మరియు మానిక పరిశుభ్రత,ఆయుష్మాన్ భారత్ పిఎంజేయేవై వందన కార్డులు,క్షయవ్యాధి పరీక్ష,చెవి,ముక్కు,దంత వైద్య పరీక్షలు,ఆయుష్ సేవలు మరియు మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## పాఠశాలలను క్షేత్రస్థాయిలో డిడి, ఏటిడబ్ల్యూఓలు పర్యవేక్షించాలి

- విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి
- ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

విశాలాంధ్ర -సీతంపేట: ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏ టి డబ్ల్యూ ఓ లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన ఐటిడిఎ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకులాల ప్రిన్సిపాల్ లు, వార్డెన్ లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటినుండే దృష్టి పెట్టాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్లను ప్రతీరోజూ శుభ్రపరచాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఏటీడబ్ల్యూవోలు సూర్యం, మల్లికార్జునరావు, డిడి సెక్షన్ సూపరింటెండెంట్ అప్పారావు, పీఎంఆర్సీ జీసీడిఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో శనివారం ఉదయం ఎనిమిది గంటల నుండి రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈబి శంకరరావు తెలిపారు. పెదమేరంగి జియ్యమ్మ వలస సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే కార్యక్రమం జరుగుతుందని అన్నారు దీనిని మండలంలోని విద్యుత్ వినియోగదారులు ప్రజలు గమనించి సహకరించగలరని ఆయన కోరారు.

సీతంపేట : రేపు అనగా తేది:20.09.2025 33/11కేవి సీతంపేట సబ్ స్టేషన్ 11కేవి కుసిమి ఫీడర్ మైంటెనెన్ వర్క్ పనులు చెట్లు నరకటం జరుగును అని కుసిమి చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 02:00లో వరకు ఉండునని ఈఈ విష్ణుమూర్తి, డిఈ చక్రవర్తి, సబ్ ఇంజనీర్ జి.నీలిమ తెలిపారు. ఆ గ్రామాలకు సంబంధించిన ప్రజలు అందరు సహకరించవలసినదిగా విద్యుత్ సిబ్బంది పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## రక్తదానం చెయ్యండి... అపోహలు వీడండి

విశాలాంధ్ర-పాలకొండ : రక్తదానం విరివిగా చెయ్యండి అపోహలు వీడండి ఆరోగ్యవంతమైన జీవితం గడపండి అని స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యులు సూపరెంటెడ్ డాక్టర్ చిరంజీవి డిఎస్పి ఎం రాంబాబు పేర్కొన్నారు శుక్రవారం స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు ముందుగా ఈ భారీ ర్యాలీని డిఎస్పి ఎం రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వైద్యులు చిరంజీవి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం చక్కగా ఉంటుందని శరీరంలో మళ్లీ రక్తం పునరుత్పత్తి యధావిధిగా ఉంటుందని దీనిపై ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చారు రక్తదానం చేయడం వలన మీరు ఇచ్చినటువంటి రక్తం వేరొకరికి ప్రాణదానంగా ఉంటుందని వెల్లడించారు ఈ కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని చేయడం జరుగుతుందని అలాగే ఆరోగ్యం పట్ల అజాగ్రత్త వహించకుండా ప్రస్తుతం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వంఅన్ని సదుపాయాలు కల్పిస్తూ ఉన్నాయని రోగులు సద్వినియోగపరచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది స్టాఫ్ నర్సులు సహాయకులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోటదుర్గమ్మ ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-పాలకొండ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పశు సంవర్థక మత్స్య,మరియు పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు వారికి శుక్రవారం స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ కోటదుర్గమ్మ తల్లి శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా మంత్రి వారిని కలిసి ఆహ్వానం ఇచ్చారు కోటదుర్గమ్మ ఉత్సవాలకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.



## సబ్సిడీలు పొందాలంటే ఈక్రాఫ్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం మండలం నందు ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి గాను అన్ని పంటలకు ఈ పంట నమోదు చేయడం జరుగుతుంది కనుక, ఈ పంట అనేది ఎంత ముఖ్యమో వ్యవసాయశాఖ వారు తెలుపుచున్నారు. ముఖ్యంగా వరి పంట ధాన్యం గవర్నమెంట్ వద్ద అమ్ము కొనుటకు, ప్రకృతి వైప రీత్యాల వలన పంటకు నష్టం వాటిల్లినట్లు అయితే క్రాప్ డామేజ్ లో గవర్నమెంట్ ఇచ్చే నష్ట పరిహారం పొందాలి అన్న అంతేకాక, బ్యాంక్స్ వద్ద పంట రుణాలు పొందాలి అన్న, అన్న దాత సుఖీభవ పొందాలి అన్న, క్రాప్ ఇన్సూరెన్సు పొందాలి అన్న, ఇతర గవర్నమెంట్ స్కీమ్స్ ఏమి పొందాలి అన్న ఈ పంట నమోదు తప్పని సరి కనుక ఇ నెల అనగా సెప్టెంబర్ 30 నాటికి ఈపంట నమోదు కార్యక్రమం పూర్తవుతుంది కనుక అన్ని గ్రామాల రైతులు తమ తమ సచివాలయాలు నందు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్/హార్టికల్చర్ అసిస్టెంట్స్ ఉంటారు కనుక మీ యొక్క పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని ఏ పంట వేసారో అదే పంటలు కచ్చితంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని దేవీపట్నం మండల వ్యవసాయ అధికారి ఎం.సత్యదేవి తెలియజేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ దంపతులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : తల్లిని కోల్పోయిన నాలుగు నెలల పసివాబుకు గసభ సర్పంచ్ దంపతులు పాంగి సునీత, సురేష్ కుమార్ గసభ గ్రామానికి చెందిన పాంగి బుచ్చలమ్మ గత రెండు వారల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ దంపతులు కొంత సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పసిబాబు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సహాయాన్ని అందించి నా సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో 35 టన్నులు యూరియా

సొసైటీ ఛైర్మన్ కేశవ్ వెల్లడి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలానికి 35 టన్నులు యూరియ రావడం జరిగిందని, అందులో భాగంగా రాజవొమ్మంగి సొసైటీ గిడ్డంగిలో 25 టన్నుల, జడ్డంగి ప్రాంతం రైతు భరోసా కేంద్రాల వద్ద 10 టన్నులు యూరియా సిద్ధంగా ఉందని సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్ శుక్రవారం తెలిపారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, మండలలో రైతులకు సరిపడా యూరియ సిద్దంగా ఉందని ఆయానన్నారు. శుక్రవారం స్థానిక రైతు సహకార పరపతి సంఘం సొసైటీ గిడ్డంగి వద్ద ఆయన రైతులకు యూరియ అందజేశారు, కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ మెంబర్ విషం శెట్టి చిట్టెమ్మ, చిట్టిబాబు, ఊటా చినబాబు, టేకు నూకరాజు, అప్పారావు సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్తవీధి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎన్నికలు స్థానికంగా జిపిఎస్టీడబ్ల్యు దుచ్చరపాలెంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ, రాష్ట్ర జోనల్ సెక్రెటరీ బౌడు గంగరాజు, హాజరై నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించటం జరిగింది. నూతన మండల అధ్యక్షులుగా కిల్లంగి పెద్దబ్బాయి, జనరల్ సెక్రటరీగా పొడుగు సత్యనారాయణ, మహిళా అధ్యక్షులుగా కంకపాటి బాల గాంధీ, ఎన్నికవ్వడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన ఉద్యోగ సంఘ నాయకుడు పాతన రామరాజు, ముక్కల కామేశ్వరరావు, రెడ్డి వెంకటేష్ మిగతా కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ప్రకృతి సాగుతో పంటలకు మేలు

- రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి
- ఏఓ మధుసూదనరావు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు సాధ్యమని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి మధుసూధన రావు అన్నారు. మండలంలోని గంజి గెడ్డ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గిరి రైతులకు రసాయ నిక ఎరువులతో కలుగు అనర్థాలు, పకృతి సాగుతో కలిగే మేలు, పంటల దిగుబడి తదితర అంశా లను రైతులకు వివరించారు.అలాగే రైతులు సెప్టెంబర్ 30వ తేదీ లోగా తప్పనిసరిగా ఈ -క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు మాత్ర మే అన్నదాత సుఖీభవ, ఎరువులు, విత్తనాలు రాయితీపై యంత్రాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో విహెచ్ఎ శోభన్, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగానే బంగారు కుటుంబాల దత్తత

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : స్వచ్ఛందంగానే బంగారు కుటుంబాల దత్తత ఉంటుందని, మార్గదర్శి నిర్ణయమే ముఖ్యమని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పి4 బంగారు కుటుంబాల దత్తతపై జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తతకు మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. ఇందులో ఎటువంటి ఒత్తిడి లేదని వారు స్వచ్ఛందంగా, ఇష్టపూర్వకంగానే రావచ్చని పేర్కొన్నారు. అలాంటి వారినే మార్గదర్శిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మార్గదర్శులకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచించారు. మార్గదర్శిల ఎంపికకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిందని, దానిని తూ.చ తప్పకుండా పాటించాలన్నారు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఇలా అన్ని వర్గాల్లోని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవచ్చని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులకు ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. మార్గదర్శుల వల్ల బంగారు కుటుంబాల్లో చిన్న మార్పు వచ్చినా వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని జేసీ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతో పాటూ సామాజిక స్పృహ కూడా ఉండాలని హితావు పలికారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మధ్య ఇబ్బందులు కలిగితే పరస్పరం మాట్లాడుకుని పరిష్కరించుకునే లా కృషి చేయాలని సూచించారు. బంగారు కుటుంబాలకు సహాయ సహకారాలను అందించి మార్గదర్శి ఆదుకోవచ్చని, ఈ విషయంపై మార్గదర్శికి అవగాహన కల్పించి వారి పేర్లను పీ4 నందు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

## ఆకు కూరలు, చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి

విశాలాంధ్ర-చింతపల్లి : పాతకాలపు ఆహారపు అలవాట్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం సంప్రాప్తిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. శుక్రవారం భౌర్తి, పశువుల బంధ, డైరీ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ మహా కార్యక్రమాలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులకు, కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ముఖ్యంగా పాత కాలం ఆహారపు అలవాట్లు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని, ముఖ్యంగా ఉప్పు, పంచదార, నూనెల వాడకాన్ని తగ్గించాలన్నారు. వాటి వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా ఉప్పు, చక్కెర, నూనెలు అవసరమైన దానికన్నా ఎక్కువ ఉపయోగించడం వలన రక్తపోటు, గుండెకి సంబంధించిన అనారోగ్యాలు, మధుమేహం, మూత్రపిండాలకు (కిడ్నీలకు) సంబంధించిన వ్యాధులు రావడానికి అవకాశం ఉందని, కాబట్టి వాటి వినియోగం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని లబ్ధిదారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు గౌరీ, జయ భారతి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

- సచివాలయ సిబ్బంది రాక కోసం ఎదురుచూస్తున్న డిడిఓ
- సచివాలయాన్ని తనిఖీ చేసిన గూడెంకొత్తవీధి ఎంపీడీవో

విశాలాంధ్ర-జికే వీధి : అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులకు దుమ్మా కొట్టారు. ఉదయం 11 గంటల వరకు సచివాలయ సిబ్బంది ఎవరు సచివాలయం కు రాకపోవడంతో వీరి రాక కోసం వివిధ పనుల నిమిత్తం గూడెం కొత్త వీధి సచివాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ గ్రామపంచాయతీ డిడిఓ బాలకృష్ణ సకాలంలో సచివాలయం కి వచ్చినా సిబ్బంది రాకపోవడంతో ఆయన ఈ విషయం మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ విషయం తెలిసిన గూడెం కొత్తవీధి మండల అభివృద్ధి అధికారి రమణ బాబు గూడెం కొత్త వీధి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి సచివాలయ ఉద్యోగి తప్పనిసరిగా సమయపాలన పాటించి వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని ఆయన హెచ్చరించారు.

## అంతర్జాతీయ హిందూ దేవాలయాల అవార్డుల ఎంపికలో వలబోజుల రాకేష్‌కు స్మారకరత్న బిరుదుతో అవార్డు

విశాలాంధ్ర-చింతూరు : అంతర్జాతీయ హిందూ దేవాలయాలు & ఆధ్యాత్మిక జ్యోతిష్కుల సంక్షేమ ట్రస్ట్-విల్లుపురం, తమిళనాడు వారు భారతదేశం 6వ అంతర్జాతీయ ఆధ్యాత్మిక జ్యోతిష సదస్సును వరంగల్‌లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేదపండితులు అందరూ పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి చింతూరు గ్రామానికి చెందిన వలబోజుల రాకేష్‌కు ఈ అరుదైన గౌరవం లభించింది. అంతర్జాతీయ హిందూ దేవాలయాలు & ఆధ్యాత్మిక జ్యోతిష్కుల సంక్షేమ ట్రస్ట్ ఐకానిక్ అవార్డు తెలంగాణ 2025 వారు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు వాస్తవ్యులు అయిన వలబోజు రాకేష్ శర్మకు అత్తలూరి బాల శంకర శాస్త్రి, డోనోజు పరిపూర్ణ చార్యులు, డాక్టర్ విశ్వనాథ్గారి చేతులమీదుగా 'స్మార్తరత్న' అనే బిరుదుతో అవార్డు దక్కింది.

## పంచాయతీ నిధులతో రోడ్డు మరమ్మతు పనులు

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : మండలం మాకవరం పంచాయతీ మొక్క పుట్టు లబడపుట్టు గ్రామాలలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా కొండచర్యలు విరిగిపోవడంతో తారురోడ్డు మరమ్మత్తులు గురికావడంతో పంచాయతీ నిధులు వెచ్చించి రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టామని సర్పంచ్ కే గంగాధర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు కొండ చర్యలు విరిగిపడిన సంఘటనపై ప్రభుత్వం సంబంధించిన అధికారుల స్పందించకపోవడంతో పంచాయతీ కార్యదర్శి వి చిన్నాన్నతో సంప్రదింపులు చేసి పంచాయతీ నిధులతో రహదారి మరమ్మత్తు పనులు చేపట్టమని ఆయన అన్నారు. వర్షాల కారణంగా తారు రోడ్డు మట్టి రోడ్డు మట్టితో కూరుకు పోవడంతో అది జెసిబి సహాయంతో రోడ్డును మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. కొండ చర్యలు విరిగిపడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబడపుట్టు మొక్కపుట్టు గ్రామస్తుల కష్టాలను సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడంతో పంచాయతీ నిధులు వెచ్చించి రోడ్డు మరమ్మతులు చేపడం జరిగిందని సర్పంచ్ గంగాధర్ అన్నారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెదేపా యూనిట్ ఇంచార్జి చెండా బాబూజీ, పిసా కార్యదర్శి వంతల.ల్ లక్ష్మణ్ ఆడి కటియ.రాజేంద్ర పాంగి వెంకట్రావు త్రినాథ్ లు దగ్గరుండి రహదారీ మరమ్మత్తులు పనులు చేపట్టారు.

## అక్రమ మద్యం స్వాధీనం... అదుపులో ఇద్దరు వ్యక్తులు

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు లక్షల 35 వేల 200 రూపాయల విలువగల అక్రమ మద్యాన్ని బరడ సమీపంలో గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ముంచంగిపుట్టు ఎస్సై జే.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయనవిలేకరులలు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా జోలపుట్టు నుండి పనసపుట్టు గ్రామం ఒడిస్సా వైపు బొలెరో పిక్ అప్ వాహనంలో అక్రమంగా ఒడిస్సా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన వారు జోలపుట్టు గ్రామానికి చెందిన మహమ్మద్ అహ్మద్, గుప్తా ఖర అనే వ్యక్తులుగా గుర్తించామన్నారు. ఏపీ 39 టీజీ 9868 బొలెరో పిక్ అప్ వాహనంతో పాటు అందులో తరలిస్తున్న డబై బాక్సులలో 1680 కింగ్ ఫిషర్ టిన్ బీర్స్‌ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రెండు లక్షల ముప్పై ఐదు రెండు వందల రూపాయలుగా ఉంటుందన్నారు. బొలెరో పిక్ అప్ వాహనం జోలపుట్టు గ్రామానికి చెందిన పండా జగన్నాథంకు చెందినదిగా గుర్తించామన్నారు. అక్రమ మద్యం రవాణాలో జగన్నాథం పాత్రపై కూడ పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న జగన్నాథంను త్వరలోనే అదుపులో తీసుకుంటామని పాత్రికేయులకు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలను రిమాండ్‌కి తరలించమని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం ఇచ్చి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలి

**విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం :** తల్లిదండ్రులు తమ పిల్లలకు పోషకాహారం ఇచ్చి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి కనకదుర్గ సూచించారు. రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లో ఆయిల్ ఫుడ్ వినియోగం తగ్గించాలని కోరారు. బయట దొరికే నూడిల్స్, సమోసా, బిర్యానీ వంటి ఆహార పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. 470 మంది థైరాయిడ్ తో బాధపడుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన పోషకాహారం అందించి పిల్లలను ఆరోగ్యం గా ఉంచాలని ఆమె కోరారు.

## వెంగళారాయ సాగర్ ఆయకట్టుకు సాగు నీరందించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్

**విశాలాంధ్ర-మక్కువ :** మండలంలో వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పరిధిలో తూరు మామిడి పరిది లో ఆర్సీసీలో 19% కాలువను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు రైతులతో కలిసి శుక్రవారం పరిశీలన చేశారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పరిధిలో 24700 ఎకరాలు భూమికి సాగునీరు అందించాల్సి ఉండగా కేవలం 16 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తుందని ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ కాలువలు మరమ్మతులు చేయకపోవడం వలన రైతులకు నీరు వెళ్లడం లేదని అన్నారు తూరుమామిడి, సాంతేశ్వరం గ్రామాలుకు సంబంధించి ఆర్ బి సి లో 19%, 18% కాలువల పరిధిలో సుమారు 1000 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా నీరు అందడం లేదని అన్నారు ప్రాజెక్ట్ చైర్మన్ తూరుమామిడి గ్రామం నుంచి ఉన్నప్పటికీ తూరుమామిడి గ్రామానికి సకాలంలో కాలువలు మరమ్మతులు చేయకపోవడంతో నీరు అందడం లేదని విమర్శించారు కాలువ చైర్మన్ ఉన్న గ్రామానికి సాగునీరు ఇవ్వలేకపోతే వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు పరిధిలో మిగిలిన గ్రామాలకి కూటమీ ప్రభుత్వం ఏమి సాగు నీరు అందిస్తుందని ప్రశ్నించారు. అలాగే ఈ కాలువలే కాకుండా ఎల్బీసీ, ఆర్ఎంసి పరిధిలో పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని ఎల్బీసీ పరిధిలో ఆక్వి డేట్ పూర్తిగా నాశనం అయిపోయి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కొత్త ఆక్విడేట్ నిర్మాణం చేయలేదని దానివలన 4000 ఎకరాలకి సాగునీరు అందడం లేదని అన్నారు సాగర్ ప్రాజెక్టు పరిధిలో సుమారు 65 లక్షల రూపాయలు నిధులు అంచనాలు వేసి మంజూరు చేశారని సమాచార హక్కు చట్ట ప్రకారం అడిగితే ఇచ్చారని ఆ నిధులు మరమ్మత్తులకు ఉపయోగిస్తే ఈపాటికి చివరి భూమి వరకు సాగునీరు అందదేదని మరి ఆ నిధులు ఖర్చు చేశారా లేదా, ఖర్చు చేస్తే ఎందుకు చివరి భూమికి నీరు వెళ్లడం లేదని అధికారులు ప్రశ్నించారు ఇప్పటికైనా 65 లక్షల రూపాయలు పూర్తిస్థాయిలో ఖర్చు చేసి కాలువల మరమ్మత్తులు చేసి చివరి ఆయికట్టు వరకు ఆర్సిసి ఆర్ఎంసి పరిధిలో సాగునీరు అందించాలని లేకపోతే రైతులను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తూరుమామిడి రైతులు పాల్గొన్నారు.

## ఆటో, క్యాబ్ డ్రైవర్లను నమ్మించి మోసం చేసిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం

**విశాలాంధ్ర-బలిజిపేట :** మహిళలకు ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్క ఆటో,క్యాబ్ డ్రైవర్లందరికీ సంవత్సరానికి 15,000 ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మాట మార్చి ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేయడం సరైంది కాదని ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్కి వాహన మిత్ర అమలుచేయాలని బలిజిపేట తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కుమారికి వినతిపత్రం అందించిన నాయకులు, ఈ సందర్భంగా బలిజిపేట ఆటో వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయలు మోహన్, హరి, డిమాండ్ చేశారు. రోజురోజుకి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కరెంటు చార్జీలు ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఆటో క్యాబ్, డ్రైవర్లకు సంవత్సరానికి 30000, వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించాలని, సాధికారిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వేలాది రూపాయలు జరిమానాలు విధించే జీవో నెంబర్ 21,రద్దు చేయాలని, రోడ్డు టాక్స్, ఫిట్నెస్ చార్జీలు, పెనాల్టీలు, రద్దు చేయాలని సూచించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ప్రకటించిన వాహన మిత్ర పథకం అమలులో పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని 300,యూనిట్లు ఐ.టి రిటన్స్, 1,000 చదరపు అడుగుల ఇల్లు ఉంటే వాహన మిత్ర కు అనహరులని ప్రకటించటం సరైనది కాదని వెంటనే ఆంక్షలు ఎత్తివేసి ప్రతి ఒక్క ఆటో క్యాబ్ డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలపై కలెక్టర్ చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇచ్చేలా లేరని ఈ విషయంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీశంకరరావు తదితరులు పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల గ్రామం వద్ద గల టిడ్కో ఇల్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు గత ఎనిమిది ఏళ్లుగా టిడ్కో ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లబ్దిదారులకు వైసిపి, కూటమి ప్రభుత్వాలు నిరాశను మిగిల్చాయన్నారు. టిడ్కో గృహాల విషయంలో వైసిపి, కూటమి ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సాధ్యమన్నారు. 2017లో అధికారంలో ఉన్న టిడిపి ప్రవేశపెట్టిన టిడ్కో గృహాలు ఇప్పటివరకు లబ్ధిదారులకు అందకపోవడం బాధాకరమన్నారు. అప్పటి టిడిపి, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి, ఇప్పటి కూటమి పాలకులు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టే పరిస్థితి లేదని ఆరోపించారు.సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశతో ఉన్న పార్వతీపురం, సాలూరు పట్టణాలకు చెందిన టిడ్కో లబ్ధిదారులకు సొంతింటి కల ఎప్పటికీ నెరవేరుతుందోనని అనుమానం వ్యక్తం చేశారు. పార్వతీపురానికి 1104, సాలూరుకు 1440 టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. వాటికోసం లబ్దిదారుల నుండి కొంత మొత్తం డీడీలు రూపంలో లబ్ధిదారుని వాటా కూడా వసూలు చేసినట్లు తమకు తెలిసిందన్నారు. మంజూరు చేసిన ఇళ్లలో కొన్ని రద్దు చేశారన్నారు. రద్దు చేసిన వారికి ఇప్పటివరకు డీడీలు చెల్లించలేదన్నారు. దీంతో వారు కూడా ఇల్లు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే పార్వతీపురంలోని టిడ్కో గృహాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. డ్రైన్లు, రక్షణ గోడలు, పైప్ లైన్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. సాలూరులో గృహాల సముదాయం నిర్లక్ష్యానికి గురైందన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి లబ్దిదారులకు తగు సమాధానమిచ్చే వారు కరువయ్యారన్నారు. టిడ్కో గృహాలు విషయంలో అధికారులకు, పాలకులకు చిత్తశుద్ధి లోపించిందన్నారు. తక్షణమే టిడ్కో గృహాలు విషయమై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి లబ్ధిదారులకు స్పష్టతనిచ్చి న్యాయం చేయాలన్నారు. దీనిపై కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలన్నారు.

## పశువులకు గాలి కుంటి వ్యాధి టీకా ఎంతో కీలకం

**విశాలాంధ్ర-హుకుంపేట :** పశువులకు గాలి కుంటి వ్యాధి టీకా ఎంతో కీలకం అని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వి. జయరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ములియపుటు పంచాయితీ పాటి మామిడి, కులుపాడు, రంగశీల పంచాయతీ బోడిగపు టు గ్రామాలలో గాలి కుంటు వ్యాధి ఎఫ్ ఎం డి టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం కాపాడటంలో ఎఫ్ఎండి టీకా ఎంతో కీలకమని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకో వాలని విజ్ఞప్తి చేశారు. పశువులకు సమయానికి టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా నిరోధించగలమని, పశుసంవర్ధక రంగంలో రైతులు నష్టాలను తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. అర్హత కలిగిన అన్ని పెద్ద పశువులకు గాలికుంటూ టీకాలు వేయించమని ఆయన లబ్ధిదారులను కోరారు. నాలుగు నెలలకు మించిన దూడలకు బూస్టర్ టీకా పునర్వ్యాధి నిరోధక టీకా తప్పకుండా చేయించమని విజ్ఞప్తి చేసారు. మండలంలో ఇప్పటివరకు 3 వేల 471 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం ఇప్పటి వరకు 39 వేల 523 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన అన్నారు. అనంతరం స్థానిక పశువైద్య సిబ్బందిని అభినందిస్తూ, ప్రతి గ్రామంలోనూ ఈ టీకా కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలుచేయాలని ఆయన సూచించారు. రైతులు పశువులను టీకా క్యాంపు కార్యక్ర మానికి కోసం తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. పశువులను రక్షించుకోవడమే మా ప్రధాన లక్ష్యం. అందరు పశుపాలకులు ఈ టీకా కార్యక్రమంలో పాల్గొని తమ పశువులను రక్షించుకోవాలని పశువైద్యులతో సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక పశువైద్య అధికారి కె.చరణ్, సచివాలయం ఏహెచ్ఏలు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలి

జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి

**విశాలాంధ్ర-కురుపాం :** ప్రభుత్వ కళాశాల, పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరుస్తూ నాణ్యమైన విద్యతోపాటుగా పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశించారు. విద్యార్థినుల్లో రక్తహీనత సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.శుక్రవారం జియ్యమ్మవలస, కురుపాం మండలాల్లో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కురుపాంలోని ఆం.ప్ర. గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, ఎపి మోడల్ స్కూల్ కలెక్టర్ సందర్శించారు. ప్రతీ విద్యార్థినికి తొమ్మిది పాయింట్ల కంటే రక్తం తక్కువ ఉండరాదని అన్నారు. క్యారెట్, మునగాకు, పోషకాలు కలిగిన ఆహారంతో మంచి ప్రయోజనం ఉన్నందున, వాటిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వయసుకు తగిన బరువు, ఎత్తుతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే రక్తహీనత ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. రక్తహీనత సమస్యలు ఉన్న అమ్మాయిలకు సరైన పౌష్టికాహారం అందించిన పిదప, మరోసారి హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, విద్యా శాఖ అధికారులకు మార్గదర్శకాలను జారీచేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు త్వరగా హెచ్బీ పర్సెంటేజ్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని కురుపాం సీహెచ్సీ వైద్యునికి ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కురుపాంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తూ, విద్యార్థులతో కలిసి భుజించి, ఆహార నాణ్యత ప్రమాణాలను రుచి చూశారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యతో పాటు పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. అందుకు తగిన ప్రణాళికలు ఇప్పటినుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముందుగా జియ్యమ్మవలస మండలం చినమేరంగిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అంబులెన్సు ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. లాగ్ బుక్ ను పరిశీలించి, అంబులెన్సు లో ఉన్న పరికరాలు,ఎమర్జన్సీ కిట్ తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రోగులకు సత్వర సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వాతావరణం కనిపించేలా పరిసరాలను తీర్చిదిద్దాలని వైద్యాధికారులకు సూచించారు. పాము, కుక్క కాటుకు గురైనవారు, జ్వరంతో బాధపడే చిన్న పిల్లలు, గర్భిణీల ఓపిని పరిశీలించిన కలెక్టర్ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలు, భోజన సదుపాయాల గురించి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో మందుల కొరత ఉండరాదని, సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఈ పర్యటనలో ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణరావు, సీహెచ్సీ వైద్యాధికారి డా.డి.చైతన్య, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, కురుపాం ఆం.ప్ర.గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనురాధ, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు భవనాలు శాఖమంత్రిని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**విశాలాంధ్ర-పార్వతీపురం:** నియోజక వర్గంలోని బైపాస్ రోడ్డు, సీతానగరంబి అజ్జాడ, వెంకమ్మపేట రోడ్డు తదితర రోడ్ల నిర్మాణం, మరమ్మతులు గూర్చి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర రోడ్ల భవనాలు శాఖమంత్రి జనార్ధన రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసి నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని పలు ఆర్ అండ్ బి రోడ్లపై ప్రతిపాదనలు అందజేసినట్లు తెలిపారు. శాసనసభ సమావేశాలలో రెండోరోజు ఆయన పాల్గొన్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు శక్తి టీమ్స్ ద్వారా అవగాహన

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల గవర్నమెంట్ బ్రాంచ్ హైస్కూలును సందర్శించి హైస్కూల్లో గల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పిస్తూ ప్రతి చోట ధైర్యంగా తమకు ఏ సమస్య వచ్చినా శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబరు 112 లేదా వాట్సాప్ నెంబర్ 7994385111 కి కాల్ చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాస రావు(1154), హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుళ్ల పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి దశలో పోషకాహారం తప్పనిసరి

**విశాలాంధ్ర-కొమరాడ :** జీవితంలోని ప్రతి దశలో తప్పనిసరిగా పోషక ఆహారం కలిగి ఉండాలని ఐసిడిఎస్ కొమరాడ ప్రాజెక్టు అధికారి జి సుగుణ కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని గుమడ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ మహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్రావు మాట్లాడుతూ గర్భిణీలకు సీమంతలు చేసి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలోని ప్రతి దశలో పోషకాహారం గురించి విస్తృత అవగాహన పెంపొందించడానికి, దీనిని ప్రతి సంవత్సరం పోషణ్ మాహ్ (సెప్టెంబర్ 1 నుండి 30 వరకు) మరియు పోషణ్ పఖ్వాడా (మార్చి పక్షం)గా నిర్వహిస్తామని తెలిపారు. 7వ రాష్ట్రీయ పోషణ్ మాహ్లో భాగంగా, వివిధ స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోషణ్ అభియాన్ కింద, 'పంచ సూత్రాలు' లేదా పోషకాహారం యొక్క ఐదు వనరులు - పిల్లల మొదటి 1000 రోజులు, రక్తహీనత, విరేచనాలు, చేతులు కడుక్కోవడం మరియు పారిశుధ్యం మరియు పౌష్టిక ఆహారం అందించడంపై వినియోగించడంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరాడ వైద్య అధికారి శిరీష, వైద్య సిబ్బంది అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు రాజేశ్వరి, రాజీ, తదితర సిబ్బంది గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువకులకు హోమ్ స్టే ద్వారా పూర్తిస్థాయి ఉపాధి కల్పించాలి

సెంటర్ ఫర్ ట్రైబల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు డా.పల్లాల రాజీ కుమార్రెడ్డి

**విశాలాంధ్ర-మారేడుమిల్లి :** గిరిజన నిరుద్యోగ యువకులకు హెూమ్ స్టే ద్వారా పూర్తిస్థాయి ఉపాధి కల్పించాలని రూరల్ డెవలప్ మెంట్ సంస్థ అధ్యక్షులు పల్లాల రాజ్కుమార్రెడ్డి పిఓ స్మరన్ రాజ్కు లేఖ ద్వారా తెలపటం జరిగింది.మారేడుమిల్లి మండల పర్యటనలో భాగంగా రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారి స్మరన్ రాజ్ వారిని కలిసి మారేడు మిల్లి మండల పరిధిలో గల "హెూం స్టే"హౌస్లు నిరుద్యోగ యువతి యువకులకు దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత కలిగిన విద్యావంతులకు నిరుద్యోగులకు, ఉపాధి కల్పించాలని నిరక్ష్యరాష్యత గల గిరిజనులను రాజకీయంగా అధికారులు బినామీ లకు కొంత మందికి ప్రోత్సహిస్తున్నారు అని, బినామీ అభ్యర్థులకు కాకుండా చదువుకున్న నీరు పేద యువకులకు అవకాశం కల్పించాలని సెంటర్ ఫర్ ట్రైబల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు డా.పల్లాల రాజ్కుమార్రెడ్డి ప్రోజెక్ట్ అధికారికి వివరించారు.అలాగే మండలంలో రైతులకు లీజు పేరుతో భూములు తీసుకొని,అక్రమంగా భూములు లాక్కొని కేసులు పెట్టి కోర్టు ద్వారా నోటీసులు పంపిస్తున్నా రని రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని గిరిజన రైతులు ఆవేదను తెలియజేసారు.అందుకు గాను మండల పరిధిలో మొత్తం రీసర్వే చెయ్యాలని ప్రోజెక్ట్ అధికారికి లేఖ ద్వారా తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి మండల తహసీల్దార్ బాలాజీ, ఎంపిడిఓ మడకం రత్న కుమారి సంభంధిత కార్యాలయ సిబ్బంది, సిటీఆర్ సంస్థ సభ్యులు కోండ్ల సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్

**విశాలాంధ్ర-కొమరాడ :** మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు అన్నారు. గుమడలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు,వైద్య సేవలు పరిశీలించారు. బిపి,షుగరు,క్యాన్సర్ స్క్రీనింగ్ జరిపి గుర్తించి ఎన్.సి.డి4.0 యాప్లో నమోదు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అక్కడ ప్రజలకు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు, పోషకాహార అవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్, క్షయ నిర్ధారణ పరీక్షలు, నిక్షయ్ మిత్రల నమోదు, సికిల్ అనీమియా పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, పరిశుభ్రతపై అవగాహన,ఆయుష్ సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.ఎం.శిరీష, సిడిపిఓ సుగుణకుమారి, ఏఎంఓ సూర్యనారాయణ, సర్పంచ్లు గాయత్రి, సూపర్వైజర్స్ జయ గౌడ్, నిర్మల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమృత ఆహారాన్ని తీసుకోండి : డాక్టర్ రామ్మోహనరావు

**విశాలాంధ్ర-పార్వతీపురం :** డిగ్రీ విద్యార్థులు ఒత్తిడిలేని విధముగాఉండి చదువుకోవాలని, అమృతఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించగా, విద్యార్థినీ విద్యార్థులకు, కళాశాలఅధ్యాపకులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి పలుఅంశాలను తెలియజేశారు. మంచి ఆరోగ్యాన్ని పొందడానికి కావలసిన చిట్కాలను వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఆహార నియమాలపై పూర్తిగా వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మరో వైద్యులు డాక్టర్ చింతల దేవ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మానసిక ఒత్తిడి దూరం లేకుండా ఉంటూ సత్ప్రవర్తులుగా, ఉత్తమ విద్యార్థులుగా తయారు కావాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె.రోజు, కళాశాల అధ్యాపకులు కొత్తాడ శంకరరావు, గుప్తా, ఎం.ఎల్లంనాయుడు, కె.శ్రీనివాస రావులు, ఎన్.సత్యనారాయణ, శంకరరావు, పల్గునరావు, వెంకటరమణ, బి.తిరుపతిరావు, రమేష్, వైకుంఠరావు, ఎం సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీశంకర్రావు, టి.కిషోర్ కుమార్, నరేంద్ర, జగదీశ్వరరావు, హేమ సుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవ నాయుడు, నవీన్ కుమార్లు, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అవకతవకలు

**విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం :** 2024-25 సంవత్సరానికి సంబంధించి గుమ్మలక్ష్మీపురం మండలంలోని 27 పంచాయతీల్లో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విచారణచేసి అవకతవకలను గుర్తించినట్లు ఎస్ఆర్పి పున్నంనాయుడు తెలిపారు. ఉపాధి హామీ, హార్టికల్చర్, పంచాయతీరాజ్, ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగాల్లో జరిగిన వివిధ రకాలైన 2939 పనులకు సంబంధించి రూ.3 కోట్ల 8లక్షల 19 వేల ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. చెముడుగూడ లక్క గూడ, లుంబేసు, దుడ్డుఖల్లు, జర్న తదితర పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల్లో ఫారం ఫండ్ పనుల్లో మస్తర్లు దిద్దు బాటు, బినామీ పేర్లతో పనులు చేయించడం, ఒకే రేషన్ కార్డు మీద రెండు జాబ్ కార్డులు మంజూరు, ప్రభుత్వ ఉద్యోగి పేరిట గోశాల నిర్మాణం వంటి అవకతవకలు జరిగినట్లు తెలిపారు. మండలంలో 13436 జాబ్ కార్డులు ఉండగా ఇందులో 12821 యాక్టివ్గా ఉన్నట్లు చెప్పారు. 11724 జాబ్ కార్డులతో ఉపాధి పనులు చేసినట్లు తెలిపారు. 6330 మందికి వందరోజుల పని కల్పించామన్నారు. టీరుపాడులో రూ.1.38 లక్షలు, గొయ్యి పాకలో 38 లక్షల ఉపాధి పనుల అవకతవకలు జరిగినట్లు గుర్తించడం జరిగింది అన్నారు.దుడ్డుఖల్లు పంచాయతీలో చనిపోయిన వారి పేరు మీద రూ.3000 బిల్లు చేసినట్లు గుర్తించమన్నారు.

## జే కెఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-కొమరాడ :** జెకెఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం విక్రంపురం పంచాయతీ విక్రాంపురం గ్రామంలో స్వచ్ఛంత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పుణ్యగిరి కంటి వైద్య ఆస్పత్రి విజయనగరం డాక్టర్స్ కన్నుకి సంబంధించిన కంటికి సంబంధించిన వ్యాధుల గురించి గుర్తించడం జరిగిందన్నారు ఈ కంటి వైద్య శిబిరానికి చుట్టుపక్క గ్రామాలు అయినా కంభవలస కుమ్మరగుంట సుమారు 90 మందికి కంటి పరీక్షలునిర్వహించడం జరిగిందని 34 మందికి కంటికి సంబంధించిన వ్యాధులు ఉన్నాయని వీళ్ళకి మెరుగైన వైద్యం కోసం కంటి ఆపరేషన్ తోపాటు కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్పర్సన్ కలింగే మల్లిబాబు జెకెఎస్ సెక్రెటరీవర్గీస్ పుణ్యగిరి వైద్య సిబ్బంది రమాదేవి మేనేజర్ హరిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వాణీగాన సభ ఆధ్వర్యంలో భక్తి పాటలు

**విశాలాంధ్ర-బెలగాం :** వాణీగాన సభ సభ్యులకు మరియు పార్వతీపుర పురప్రజలకు తెలియజేయునది ఏమనగా తే 20-9-2025 ది శనివారం సాయంత్రం 5.00 గంటలకు రైతుబజారు దరి నూతనంగా నిర్మించిన "రాధాక్రిష్ణ" మందిరం నందు వాణీగాన సభ సభ్యులు మరియు పార్వతీపుర పురప్రజలచే కడు రమ్యముగా భక్తి పాటల కార్యక్రమం నిర్వహించబడునని వాణీగాన సభ కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపింది. ఈమేరకు ఆశక్తి గల గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. కార్యక్రమం అనంతరం అల్పాహారం కలదని తెలిపారు.

## నేడు శాశా ర్యాలీ... సమావేశం

**విశాలాంధ్ర-మక్కువ :** మండలంలో శాశాపై మండల కేంద్రంలో జరుగు ర్యాలీ కి అంతమంది మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉదయం 9:30 కు హాజరుకావాలని ఎంపీడీవో అర్జునరావు తెలిపారు. గ్రామపంచాయతీలో ఉన్న చెత్త కుప్పలు, పేడ కుప్పలు ఫోటోలు అప్లోడ్ చేసి జనావాస పరిసరాలలో శుభ్రపరచి ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లకు హెల్త్ చెకప్లు పారిశుధ్యం కిట్లు అందజేస్తామని తెలిపారు.

## జనసేన సోషల్ మీడియా ఇంచార్జీని నాయకులు పరామర్శ

**విశాలాంధ్ర-జీకే వీధి :** గత కొన్ని రోజులుగా టైఫాయిడ్, జాండిస్తో తీవ్ర అనారోగ్యానికి లోనైన జనసేన పార్టీ గూడెం మండలం సోషల్ మీడియా ఇంచార్జీ కొయ్యం ఇమ్మాన్యుయల్ (సిద్దు)ని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన నాయకులు పరామర్శించి మానవత్వం చాటారు.ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్, సుర్ల వీరేంద్ర స్వయంగా స్పందించి వైద్య సిబ్బందితో మాట్లాడి, చికిత్సా ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిపురం పాఠశాల పూర్వవిద్యార్థికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-పార్వతీపురం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సిపురంలో 2020- 21 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పాతిన రామకృష్ణ ఈ సంవత్సరం నీట్లో ర్యాంక్ సంపాదించి ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం జాయిన్ అయిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 6 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఆంధ్ర మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థిగా స్థానం పొందడం అభినందనీయమని పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు నల్ల బాలకృష్ణ ఈ సందర్భంగా రామకృష్ణను అభినందించారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం తన లక్ష్యాన్ని నెరవేరడానికి ఉపయోగపడిందని వైద్య విద్యార్థి రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట నాయుడు విజయ బివిఆర్కె ఎమ్ నాయుడు మురళీకృష్ణ, విద్యార్థులు తల్లిదండ్రులు నర్సిపురం మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## మన్యంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహా వారోత్సవాలు

**విశాలాంధ్ర-సీతంపేట :** మండలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కోతాము, సార, పులిపుట్టి, గోయిది ఐసిడిఎస్ కేంద్రాలలో ఈనెల 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ మహా వారోత్సవాలు నిర్వహించబడనని సీతంపేట మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి బి సింహాలమ్మ తెలిపారు. ఈ పోషణ వారోత్సవాలు ద్వారా గర్భిణీ స్త్రీలకు వారి ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని ఆరోగ్యంగా ఉండుటకు సరిపడే విధంగా పోషకాహారం అందించడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ గౌరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు అధిక పోషకాహాలున్న ఆహారం తీసుకోవాలి

**విశాలాంధ్ర-అనంతగిరి :** గర్భిణీ స్త్రీలు బాలింతలు అధిక పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని కాశీపట్నం సెక్టార్ సూపర్వైజర్ ఎస్ కే షకీల అన్నారు. రాష్ట్ర 8వ పోషక మాసం ఈనెల 17 నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగానే శుక్రవారం ఎన్ ఆర్ పురం పంచాయతీ బొంగుజ, చిమిడివలస గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు గర్భిణీ స్త్రీలు స్థానికంగా దొరికే అధిక పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని ఆమె అన్నారు గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఆహారం తీసుకోవాలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు చక్కెరతో పాటు ఉప్పు నూనె తగ్గించి ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని ఆమె తెలిపారు అదే విధంగా ఆడపిల్లలపై చిన్న చూపు తగదన్నారు పురుషులతో పాటు స్త్రీలను కూడా సమానంగా చూడాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ బి రామయ్య ఎస్ కొండయ్య అంగన్వాడి కార్యకర్తలు కే సింహాచలం జై పోలమ్మ ఆశ వర్కర్ ఎస్ సన్యాసమ్మ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా సమస్యలకై శ్రద్ధ కలిగి పనిచెయ్యాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరన్ రాజ్**

**విశాలాంధ్ర-మారేడుమిల్లి :** అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలంలో పీఓ స్మరన్ రాజ్ ఆకస్మికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ఆశ్రమ పాఠశాలను విస్తృతంగా పర్యావేక్షించటం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు తాజా ఆహార పదార్థాలు విద్యార్థులకు అందజేయాలని విద్యార్థులపై అశ్రద్ధ వహించకూడదని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మారేడుమిల్లి మండల కేంద్రంలోని గిరిజన బాల బాలికల ఆశ్రమ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యాటించి పరిశీలించారు. ముందుగా గిరిజన సంక్షేమ శాఖ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాల పరిశీలనలో ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని వారి భవిష్యత్ ను చక్కగా తీర్చిదిద్దే విధంగా బోధించాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఈ అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నది అదేవిధంగా ఈ అంగన్వాడి కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్యపై దృష్టి పెట్టే విధంగాచిన్నారులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% పరిశీలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతము ఎంతమంది ఇన్ పేషెంట్లు ఉన్నది అదేవిధంగా ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఎంతమంది బాలింతలు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన మందులు రక్త పరీక్షలు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. ఎవరైనా జ్వరాలతో ఆసుపత్రికి వచ్చిన వారిని వెంటనే స్పందించి వైద్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు

అందజేయాలని, రోగులపై పూర్తి శ్రద్ధ వహించి అనారోగ్య కావలసిన వైద్యం అందించాలని ఆదేశించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ కార్యాలయాల్లో ఎంతమంది అధికారులు ఉన్నది ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆరా తీసి దస్త్రాలను పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు ఉపయోగకరమైన మెరుగైన వివిధ రకాలైన సేవలు అందించాలని ఆయన అన్నారు. తదానంతరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో సహా ప్రాజెక్ట్ అధికారి భోజనం చేయడం జరిగింది. ఈ విస్తృత తనిఖీలో ప్రాజెక్ట్ అధికారితో తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో మడకం రత్నకుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరి

**మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను**

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ :** చిన్నారుల విద్య ప్రగతికి అసెస్మెంటు బుక్లెట్సుతో విద్యా ప్రామాణిక స్థాయిను మెరుగుపరచాలని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను సూచించారు. మండలంలోని కుజభంగి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. చిన్నారుల విద్యా ప్రామాణిక స్థాయి గుర్తించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. సమయపాలన పాటించి, విద్యతోపాటు మధ్యాహ్న భోజన పథకం అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## రోడ్లు భవనాలు శాఖమంత్రిని కలిసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

**విశాలాంధ్ర-పార్వతీపురం :** నియోజకవర్గంలోని బైపాస్ రోడ్డు, సీతానగరంబి అజ్జాడ, వెంకమ్మపేట రోడ్డు తదితర రోడ్ల నిర్మాణం, మరమ్మతులు గూర్చి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర రోడ్లు భవనాలు శాఖమంత్రి జనార్ధన రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసి నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని పలు ఆర్ అండ్ బి రోడ్లపై ప్రతిపాదనలు అందజేసినట్లు తెలిపారు. శాసనసభ సమావేశాలలో రెండోరోజు ఆయన పాల్గొన్నట్లు తెలిపారు.

## విద్యుత్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**విద్యుత్ శాఖ అధికారి ప్రసాదరావు**

**విశాలాంధ్ర-ఎటపాక :** విద్యుత్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని సూపర్నెంట్ ఇంజనీర్ ప్రసాద్ రావు కాంట్రాక్టర్ కు తెలిపారు. ఎటపాక మండలంలోని బుట్టయి గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలు గోదావరి వరదల సమయంలో విద్యుత్ స్తంభాలు నీట మునిగి విద్యుత్ అంతరాయం ఏర్పడి నెలల తరబడి గ్రామాలన్నీ చీకటిలో వుంటున్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను స్థానిక నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లగా మండల పరిధిలో వున్నా మురుమూరు నుంచి తోటపల్లి గ్రామం వరకు కొత్త విద్యుత్ లైన్ ను మంజూరు చేసారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ ను టీడీపీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూపర్డెంట్ ఇంజనీర్ (ఏ ఎసి ) ప్రసాద్ రావు, డి ఇ గబ్రేయల్,ఏ డి సుదీర్ బాబు, ఏ ఇ సూరిబాబు, జె ఇ పరుశురాం విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, విద్యుత్ లైన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు.ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ముంపు గ్రామాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుంది అని, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రాజీ పడేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం లైన్ మేన్ దేవేందర్,జె యల్ యం వీరబాబు, జె యల్ యం రాజబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు పోలవరం ప్రాజెక్టు అవినీతి ఫిర్యాదు

**విశాలాంధ్ర-దేవీపట్నం :** పోలవరం నిర్వాసిత పునరావాస కాలనీలో సందర్శించి సమావేశం ఏర్పాటు చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభాతి దృష్టికి ఆదివాసీ నాయకులు యలగాడ నాగేశ్వరావు, కారం రామన్న దొర, తెల్లం శేఖర్, కోండ్ల సాయిరాంరెడ్డి, అరగంటి వీరభద్రరెడ్డి, మడకం బంగారుబాబు, మడి అప్పన్న దొర,తదితరులు కలిసి పోలవరం ప్రాజెక్టు పేరుతో దేవీపట్నం మండలంలో జరుగుతున్న భూ కుంభకోణాలు, ప్యాకేజీ అవకతవకలు, మరియు నాన్ ట్రైబల్స్ అధికారులు కలిసి చేసిన స్కాములపై ఫిర్యాదు చేయడం, జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు, యలగాడ నాగేశ్వరావు, జాతీయ కమిషన్ సభ్యులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ మొదలైనప్పటి నుండి ప్యాకేజీ అందించే విషయంలో అనేక అవకతవకలు జరిగాయని. అవార్డ్ ఎంక్వయిరీ లో, ఆదివాసి భూములు ప్రకటిస్తే, వాటికి సంబంధించినటువంటి ప్యాకేజీ డబ్బులు నాన్ ట్రైబల్స్ దోచుకున్నారని, అలాగే ప్రభుత్వ ఆక్రమిత భూములు, గయలు, బంజర,మరియు ఆదివాసి భూములు కబ్జా చేసి వాటి పేరుతోటి కోట్లాది రూపాయలు పురావాస ప్యాకేజీని నాన్ ట్రైబల్స్, అధికారులు కలిసి దోచుకున్నారని ఆయన తెలియజేశారు. అంతేకాక (ఎల్‌టిఆర్,) కేసులు కొనసాగుతున్న భూములు మీద కూడా ప్యాకేజీలు జారీ చేశారని ఆయన కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక అధికారుల నుండి రాష్ట్ర స్థాయి అధికారులకు అదేవిధంగా దేశస్థాయి అధికారులకు కూడా లెటర్లు పెట్టి ఉన్నామని, అయినప్పటికీ స్థానిక అధికారులు వాటిపై విచారణ జరపకుండా ఇన్ని రోజులు కాలయపనా చేయిస్తూ అడ్డుకుంటూ వచ్చారని ఆయన తెలియజేశారు. సుమారు 100 కోట్లకు పైగా ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగిందని,అంతేకాక ఆదివాసులకు అందాల్సిన కోట్ల రూపాయలు డబ్బులు నాన్ ట్రైబల్స్ మరియు అధికారులు కలిసి దోచుకున్నారని ఆయన ఆధారాలతో కూడిన ధ్రువపత్రాలను కమిషన్ అందజేయడం జరిగింది. ఈఅవినీతిపై సిబిసిఐడి విచారణ జరిపించాలని ఆయన కమిషన్ను కోరారు.ఈ సందర్భంగా పలువురు ఆదివాసి నిర్వాసితులు కూడా తమ సమస్యలను మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు.

## రాజ్‌కుమార్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి**

**విశాలాంధ్ర-చింతపల్లి :** ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందిన వాడకాని రాజ్ కుమార్ (చిన్న) కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, మతం పంచాయతీ సర్పంచ్, మతం శాంత కుమారి అన్నారు. చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లమ్మసింగి కొండ (ఘాటి) రహదారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో దుర్మరణం పాలైన బీజేపీ సీనియర్ కార్యకర్త, లంబసింగి పంచాయతీ ప్రస్తుత వార్డ్ సభ్యుడు వాడకాని రాజు కుమార్ (చిన్ని) గురువారం ప్రమాదానికి గురై మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఆమె పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం లంబసింగి చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజ్ కుమార్ అంతిమ సంస్కారాల నిమిత్తం పార్టీ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్ కుమార్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాది వంటివారన్నారు. రాజ్ కుమార్ లేని లోటు పూడ్చ లేనిదన్నారు. పార్టీ కోసం చేసిన కృషిని ఎల్లప్పుడూ మరువలేమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోనిబ్బరాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ

నాయకులు సళ్ళా రామకృష్ణ, పెనుమాక రవి కుమార్, లకే భాస్కర్ రావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, జిల్లా ఐటీ కన్వీనర్ పండ ఈశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కదుళ్ల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు బోనంగి బాలయ్య పడాల్, మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ నాయకులు వసుపరి శ్రీనివాస్, దేపూరి సోమలింగం, మర్రి సాంబ, మర్రి శ్రీను, కిముడు రాంబాబు కార్యకర్తలు రాజ్ కుమార్ పార్థివదేహానికి నివాళులర్పించారు.

## ఆసుపత్రి రూపు రేఖలు మార్చండి

**- ఆసుపత్రిలో ఆదాయాన్నిచ్చే మొక్కలను నాటండి**
**- వైద్యాధికారులకు నూతన జిల్లా కలెక్టర్ ఆదేశం**

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** మండలంలోని చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నూతన కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలనుఅతి సుందరంగా తీర్చిదిద్దరంతోపాటు ఆసుపత్రి రూపురేఖలు మార్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్తో కలసి చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆసుపత్రిలో అన్ని తనిఖీ గదులు పూర్తి పరిశీలన చేసిన ఆయన ఇక్కడ ఉన్న పరిసరాలు మరింత సుందరీ కరణగా తయారు చేయాలని వారికి సూచించారు ఆసుపత్రిలో ఉన్న కిటికీలు తలుపులు అన్ని శుభ్రం చేయించాలని అన్నారు అనంతరం ఆసుపత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఎల్ఈడి లైట్లు పనిచేస్తున్నాయా అని ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ఆర్ ఆర్ కె చైతన్యను అడిగి తెలుసుకున్నారు వాటిని పనిచేసేటట్లు చూడాలని ఆయనకు తెలియజేశారు అనంతరం ఆసుపత్రి ఒక ప్రక్క ప్రహరీ గోడ లేదని గమనించి అయన ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మించాలని నిధులు మంజూరు చేస్తామని అన్నారు ఆసుపత్రి ఆవరణలో ఆదాయాన్నిచే మొక్కలు పండ్లతోటలు పెంచాలని ఆదేశించారు ఈయన వెంట జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ జి నాగభూషణరావు తహసీల్దార్ వై విజయలక్ష్మి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## పోడు పట్టాలపై గ్రామస్తుల వినతి

**అక్టోబర్ 15నాటికి సమస్య పరిష్కారం: డీపీవో**

**విశాలాంధ్ర-జీకే విధి :** గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ కుమ్మరపల్లి గ్రామస్తులు రింతాడ పంచాయతీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్,ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ సమక్షంలో, తమ పోడు భూములకు సంబంధించిన పట్టాల సమస్యను పరిష్కరించాలని డివిజనల్ పరిపాలన అధికారి (డీపీవో) కె. అప్పలస్వామిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డీపీవో స్పందిస్తూ, "అక్టోబర్ 15నాటికి అన్ని అవసరమైన చర్యలు తీసుకుని పోడు భూములపై పట్టాలు అందరికీ అందేలా చేస్తాం" అని హామీ ఇచ్చారు. గ్రామస్తులు తమ భూములపై పక్కా హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టీసు బాబు, కె. దారబాబు, బొల్లోరి రాజు, గొల్లూరి ధనూర్, జాయ్, బల్లారి శ్రీరాములు, కొర్ర చిరంజీవి, గెమ్మెల రాము, గిన్నెల యేసు రాజు తదితరులు పాల్గొని, సమస్య పరిష్కారంపై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. గ్రామస్థుల దీక్షకు స్పందించిన అధికారుల ప్రకటనతో గ్రామంలో కొంతమేర ఊరటనిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపిణీ

**విశాలాంధ్ర-అడ్డతీగల :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేంద్రంలో ఈరోజు రైతులకు యూరియా ఎరువు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో గౌరవ పీఏసీ చైర్మన్ బూరెల హరిబాబు చేతులమీదుగా అర్హత కలిగిన ప్రతి రైతుకు పారదర్శకంగా ఎరువు అందజేయబడింది. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ బూరెల హరిబాబు, 'అన్ని అర్హులైన రైతులకు ఎటువంటి లోటు లేకుండా, పారదర్శకంగా యూరియా ఎరువు పంపిణీ జరుగుతోంది. ప్రతి ఒక్కరికి అవసరమైన మేరకు ఎరువు అందించాం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ బూరెల హరిబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియా ఎరువును సమయానికి అందించడంలో సహకారం అందించిన రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి, మతం విజయభాస్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అడ్డతీగల వ్యవసాయ అధికారులు మరియు సిబ్బందికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా జి. నాగభూషణరావు**

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ జి నాగభూషణరావు అన్నారు శుక్రవారం ఆయన చినమేరంగి గ్రామంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ స్త్రీ అనేది ప్రతి కుటుంబానికి అత్యంత కీలకమైన వ్యక్తి అని అన్నారు అటువంటి స్త్రీ కుటుంబ సభ్యుల అందరికీ సేవ చేస్తూ తన ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదన్నారు ఫలితంగా రక్తహీనత పౌష్టికాహార లోపం అంతేకాకుండాఆమెకు తెలియని ఎన్నో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతుందన్నారు అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల ఆరోగ్యం పై ఆందోళన పెంచుతూ స్వస్థనారి ససక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఆరోగ్య మేళాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఆసుపత్రిలో మహిళలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఆర్ కె చైతన్య డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి

**- సేవా పక్వాడ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం**
**- బిజెపి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి**

**విశాలాంధ్ర-చింతపల్లి :** కూటమి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మతం పంచాయతీ సర్పంచ్ మతం శాంత కుమారి అన్నారు. శుక్రవారం తాజంగి విచ్చేసిన ఆమె బిజెపి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాలలో ఆ పార్టీ నాయకులతో కలసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు నిర్వహించ తలపెట్టిన సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మన్య ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సేవా పక్వాడ్ జిల్లా ఇన్చార్జి పెనుమాక రవికుమార్, రాష్ట్ర గిరిజన మోర్చా ఎస్ టి సెల్ కార్య వర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడాల్, కదుళ్ళ శ్రీనివాసరావు, బిజెపి ఎస్‌టిసెల్ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జి లకే భాస్కర్ రావు, జిల్లా ఐటి కన్వీనర్ పండా ఈశ్వరరావు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు చల్లా రామకృష్ణ, బిజెపి మండల నాయకులు వంతల మహేష్, పాంగి సుబ్బారావు, మర్రి సాంబ, మర్రి శ్రీను,జనసేన నాయకులు బొర్రా నూకరాజు, తాజంగి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి పడాల్ దాస్, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు చెట్టి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా ఉచిత వైద్యం

**విశాలాంధ్ర-కురుపాం :** స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా మహిళలందరికీ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు సూచించారు. శుక్రవారం మండలం లోని గుమ్మ సబ్ సెంటర్ లో అందిస్తున్న సేవలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఈనెల 17వ తేది నుండి అక్టోబర్ 2 వరకూ ఈ ఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.మహిళలే సమాజానికి పునాదులని, వారి ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని తెలిపారు.ప్రతీ మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటారని పేర్కొన్నారు.అక్టోబర్ 2 వరకూ జరిగే ఈ వైద్య సేవలలో మహిళలకు అన్ని టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మందులు కూడా ఉచితంగానే ఇస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు. ప్రతీ మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**బలిజిపేట :** మండలంలోని గలావిల్లి ప్రాథమిక ఆరోగ్య

కేంద్రంలో ప్రధానమంత్రి ప్రారంభించిన స్వస్తినారి స్వశక్తి పరివార్ ప్రోగ్రాములో భాగముగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నేటి నుండి అక్టోబర్ 2 వరకు వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి రేవతి తెలిపారు మహిళలే ఈ సమాజానికి పునాదులని వారి ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే అనవసర ఖర్చులు తగ్గుతాయని తద్వారా డబ్బులు ఆదా అవుతుందని సూచించారు. అక్టోబర్ 2 వరకు జరిగే ఈ వైద్య సేవలలో మహిళలకు అన్ని టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు మందులు కూడా ఉచితముగా ఇస్తామన్నారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఈ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళలకు కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలు దంత పరీక్షలు 141 మందికి పరీక్షలు జరిపారు వైద్య సిబ్బందికి అంగన్వాడి సిబ్బందికి వ్యాధి నిరోధక టీకాల పై అవగాహన కల్పించారు గర్భిణీలకు బాలింతలకు హిమోగ్లోబిన్ శాతం పెంచుకోవాలని రేవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నిహారిక చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ స్నిగ్ధ దంత వైద్య నిపుణులు డాక్టర్ రమ్య రోగులను తనిఖీలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గల వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అయినా స్టాఫ్ నర్సులు ఫార్మసిస్ట్ ఏఎన్ఎం సూపర్వైజర్లు ఆశా వర్కర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**సీతానగరం:** మండలంలోని బూర్జగ్రామంలో బూర్జ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ హేమాక్షి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రమ్య, ఆక్యుపెంచర్ వైద్యులు అంబటి జయశ్రీ ఆధ్వర్యంలో బూర్జ ఆయుర్వేదవైద్యశాల ప్రాంగణంలో స్వస్థనారి నశక్తి పరివార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బూర్జ సబ్ సెంటర్ సిబ్బంది, పెదఅంకలాం వైద్య సిబ్బంది రోగులకు రక్త పరీక్షలు, ఎన్ సి డి,క్యాన్సర్ స్క్రీనింగ్, ఏ ఎన్ సి, పి ఎన్ సి, క్షయ వ్యాధి నేత్ర, ఈ ఎన్ టి పరీక్షలునిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిశ్రీకాంత్, డాక్టర్ రమ్య, హెూమియో డాక్టర్.సుశీల, డాక్టర్ వర్మ, ఆయుర్వేద వైద్యులు మహేశ్ లు రోగులకు తనిఖీలు చేసి మందులు పంపిణీ చేయటం జరిగింది. అంగన్వాడి కార్యకర్తలు పోషణ అభియాన్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆయుర్వేద వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో అంబులెన్సు, డ్రైవర్ సదుపాయం కల్పించాలి

**వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్**

**విశాలాంధ్ర-జి కే వీధి :** పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ని మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవలస ఆసుపత్రి లో చాలా కాలంగా అంబులెన్సు లేదు, డ్రైవర్ సౌకర్యం కూడా లేకపోవడంతో బూదరాళ్ల, పెదవలస, లక్కవరపేట, దేవర పల్లి, సంకడా, రింతాడా పంచాయితీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎదుర్కొంటున్నారన్నారు. మా సమస్యను పరిష్కారం చేయ వలసిందిగా వారు కోరారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, పెదవలస పంచాయితీ వైసీపీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, జీకే వీధి మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు మావూరి రామారావు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్, మండల %ూ% సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,మండల కార్యవర్గ సభ్యులు మువ్వల చిన్నబ్బాయి, జర్రెల పంచాయితీ ఉపాధ్యక్షులు జోభ స్వామి నాధం,తదితరులు పాల్గొన్నారు.